– మనం మన సంఘంలో ప్రవేశ పెట్టే పతనం తప్పదు.''

"ఇతనెవరో యింకా కళ్లు తెరిచి చుట్టూ చూడ నట్లుంది. అవిద్య అప్పుడే పాతబడి పోయిందిక్కడ?'' ఈ అరుపు వినగానే పక్కకు తిరిగి విహారంలోని బుద్ధుని విగ్రహం వేపు తిరిగి ప్రార్థనగా ధర్మపాలుడు.

"అసూయ, మాయ, మమకారాలవంటి యీ ఘురికి ముసుగు అదే, ఆవరణను తొలగించి, పూర్తి నిజంకల జ్ఞేయ వరణాన్ని
చూపించు తథాగతా!''

తురువాత కూర్చుని నిమీలిత నేత్రాలతో

"బుద్ధం శరణం గచ్ఛామి
సంఘం శరణం గచ్ఛామి
ధర్మం శరణం గచ్ఛామి'' అని త్రిరత్నాలను శరణు వేడాడు.

* * *

-2-

పడమటివేపు నడచిన ముగ్గురూ ఒక విహారం ముందు నిల్చున్నారు. ఈ కూడలిలోనికిరావడానికి త్రోవ యిక్కడనే వుంది. ఈ యెత్తు నించి దిగువకు మెట్లున్నాయి. మెట్లు దిగి వెళ్తే బ్రహ్మఘ నది. పడమటి నించి తూర్పుకు పారుతోంది. వర్షాకాలంలో పురకలు వేసి పారేనది వేసవిలో రాళ్ల సందుల్లోనించి గలగల పారుతుంది. నిత్యం యీ కూడలికి కావలసినంత మంచి నీటిని ప్రసాదిస్తుంది. విహారం ప్రవేశపు ద్వారానికి రెండు పక్కల రెండు రాతి యేనుగులు కాపలా కాస్తున్నాయి. వరండాలో అష్ట భుజాకారపు స్తంభాలు. ప్రాకారంలోనికి వెలుగు వెళ్లడానికి చతురస్రా కారపు కిటికీలున్నాయ్. బుద్ధుని శిల్పం కరుణ రసంతో పాటు కమనీయ సౌందర్యాన్ని వొలక బోస్తోంది.

విహారంలో కాలు పెట్టా

"ఇదే కదూ యీ కూడలిలో సన్యాసి నివసించడానికి హరిసేనుడు కట్టించి దానం చేసిన అపురూపవిహారం?''

యశోధనుని ప్రశ్నకు అవునన్నట్లు తలవూపి గుణధర్ముడు జవాబు చెప్పాడు.

"ఇందులోనున్న ఆ అపురూప సన్యాసి యెవరో చూపిస్తారా?''

గుణధర్ముడు యశోధన మంత్రివేపు ఒకసారి నిదానంగా చూశాడు. అర్థం చేసుకున్న యశోధన మంత్రి లోనకు వెళ్లి ఆగాడు. లోన బుద్ధుని పుట్టు పూర్వోత్తరాల సంఘటనను చిత్రించిన జాతక కథకన్నా యీ విహారంలో కనిపించిన పట్టు పీతాంబరాలు, రాతి పలకపై పరచిన దూది పరుపులు, మహా రాజులు కూర్చోడానికితగ్గ ఆసనాలు చూస్తూనిల్చుండిపోయాడు. ఇంత మనోహరమైన పెద్ద విహారంలో నివసిస్తున్నది ఒక్కడే. ప్రధాన రక్షకుడు గుణధర్ముడు. మర్యాదగా యశోధనుని కూర్చోబెట్టి చెద్ద సన్యాసినుయ పన్నీరు వాసన వేస్తున్న పువ్వులు మీద జల్లేరు. తరువాత బంగారుపళ్లెంలో పళ్లు తీపి తీపి మిఠాయి ముందుగా పెట్టారు. పళ్ల రసం కొద్దిగా సోమరసం వాసన వేస్తోంది. యశోధనునితో పాటు గుణధర్ముడు ఆరగిస్తూనే బయటనున్న ఆర్యదేవుని లోనికి పిల్చి మిగతా అందరినీ వెళ్ళిపోమని గుణధర్ముడు సైగజేసాడు. "నీవెవ్వరవు? ఎక్కడివాడివి?'' అని యశోధనుడు నిల్చున్న ఆర్యదేవుని ప్రశ్నించాడు.

ఆర్యదేవుడు మౌనం దాల్చాడు.

"మౌనం లేనిపోని అపోహలను సృష్టించవచ్చు. సమాధానం చెప్పు ఆర్యదేవా?'' అని గుణధర్ముడనగానే.

"తథాగతుడు యేర్పరచిన యెనిమిది అంశాల మార్గంలో పడ్డాను. దీని వలన మనసు కుదుట పడింది. మోహం, ద్వేషం, లోభాలకు దూరమై నిర్వాణం సాధించాలన్న తాపత్రయమే నాది'' అన్నాడు.

"కులతత్వం, దేవుని మీద నమ్మకం లేదా?''


"నా మార్గంలో నీతికి కట్టుబడి నడవటానికి ప్రయత్నిస్తున్నాను.''

"అది సరే! నీ గతం పూర్తిగా మరచి పోయానంటే అది నిజం కాదని చెప్తున్నాను.''

## తుపాకులారణ్యం

ఈ ప్రజాస్వామ్యపు
కీకారణ్యంలో
వేణు నాదాలకు
వెదురు పొదలు లేవు.
అలసిన సామాన్యుని
గుండెలకు గురిపెట్ట
తుపాకుల తయారీకి
వాటమైన చెట్లు తప్ప!

– చంద్రశేఖర్




రొడీషియా రాయబారి మాబాబె రాబేపోబే మాస్కో వచ్చిన సందర్భంగా రష్యా రాయబారి నవ్వకో యర్వకోయ్ పెద్ద విందు ఏర్పాటు చేశాడు. ఎందరో అతిథులు వచ్చారు. రకరకాల వినోదాలు ఏర్పాటు చేయబడ్డాయి. మాబాబే ఏదో మాట్లాడుతూ "ఒడ్కా'' తాగుతు న్నాడు. నలుగురూ వింటున్నారు. నవ్వకోయ్ నవ్వుతున్నాడు.

ఇంతలో హఠాత్తుగా ఓ దృఢకాయుడు మాబాబే ప్రక్కన నిలబడి ఒక రివాల్వర్ అతని కణతలకి గురిచేశాడు. మాబాబే అదిరిపోయాడు. ఆ దృఢకాయుడు ట్రిగ్గర్ నొక్కాడు. రాబే దరిదాపు మూర్ఛపోయాడు. రివాల్వర్ గుండ్లు లేనట్టుగా ఠప్‌మంది. నీరసించి నిట్టూర్పు విడిచాడు పోబే. అందరూ హాయిగా నవ్వుకున్నారు. దృఢకాయుడు వెళ్ళిపోయాడు.

రాబేపోబే పెద్దగా అరవసాగాడు. అర్వకోయ్ అతన్ని పట్టుకుని, "మిస్టర్ పోబే! దయచేసి శాంతించండి. ఇదేమీ కుట్ర కాదు, కుతంత్రం కాదు. ఇది ఇక్కడి ఒక వినోదం. దీనిని రష్యన్ రూలే(Russian Roulette) అంటారు. తుపాకీలో ఉండే ఆరు అరల్లో ఐదు ఖాళీలు, ఒక గుండూ వుంటాయి. తుపాకీ గురిపెట్టబడిన వ్యక్తి ముఖంలోని భావాలూ, అతను చేసే చేష్టలూ మిగిలినవారికి వినోదం కలిగిస్తాయి కదా? ఆ ఉద్దేశ్యంలోనే మా దేశంలో ఈ ఆట ప్రారంభమైంది.'' అని నవ్వుజెప్పాడు.

మాబాబే ఏదో ఆలోచిస్తూ, "వినోదం కలిగించడం కోసమే అయితే ఆ ఒక్క గుండూ ఎందుకందులో?'' అని అడిగాడు.

నవ్వకోయ్ చిఱునవ్వు నవ్వాడు, "అది లేక పోతే థ్రిల్ ఏముంది?''

"ఒకవేళ పొరపాటున ఆ గుండు తగిలితే?'' సూటిగా ప్రశ్నించాడు రాబే.

"సామాన్యంగా తగలదు.'' చెప్పాడు అర్వకోయ్.

"ఒక వేళ తగిలితే?'' రెట్టించాడు పోబే.

గంభీరంగా నలుగురి కేసీ చూశాడు నవ్వకో యర్వకోయ్, "చెప్పేదేముంది. ఇంతే సంగ

ఆర్యదేవుడు మౌనంగా యిద్దరి వేపు చూసాడు.

"గుర్తు చేసుకుని చెప్పు. పూర్వాశ్రమంలో నీ పేరేమిటి? వల్లభినేలే మైత్రక వంశానికి నీకూ యేమైనా సంబంధం వుందా? నీ వర్చస్సు చూస్తుంటే నివ్వో రాజకుమారునిలా వున్నావు."

ఆర్యదేవుడు నిదానంగా నిల్చున్నాడు జవాబు చెప్పకుండా!

"నివ్వు రాజకుమారుడవైతే, ఒక రాజకుమారిని చేపట్టగలవా?" అడిగాడు యశోధనుడు.

"ఇది బౌద్ధభిక్షువు వినరాని మాటలు" అని చెవులు మూసుకున్నాడు ఆర్యదేవుడు.

"నిన్ను మళ్లీ పూర్వాశ్రమానికి తీసుకపోయే మార్గమే లేదా?"

"నన్ను చెయ్యి పట్టుకుని మళ్లీ మార్గంలో పెట్టగల జీవి యీ లోకాన్ని యీ సరికి వదిలే వుంటుంది..." వచ్చిన దుఃఖాన్ని దిగమింగి తమాయించుకుని.

నన్ను నేను తెలుసుకోడానికి తాపత్రయపడ్తున్నాను. దయచేసి నా మార్గానికి అడ్డు రాకండి." అన్నాడు ఆర్యదేవుడు.

"సరే! కాస్సేపు బయటకు వెళ్లు." ఆజ్ఞాపించాడు యశోధనుడు. తలవంచుకుని ఆర్యదేవుడు బయటకు వెళ్లాడు.

"ఆర్యదేవునికి చిత్రలేఖనంలో ఆచార్య పదవినెందు కీయకూడదూ?" అడిగాడు యశోధనుడు.

గుణధర్ముడు సవినయంగా "మీ వుద్దేశం కాదన డానికి సాహసించలేను. కాని నాకున్న యిబ్బందులు నాకున్నాయ్. ఆర్య దేవునిది చిన్న వయసు. ఇక్కడ పాతుకపోయిన కళాకారుల్లోనూ, కళను అభ్యసించే భిక్షుల్లోనూ సంఘాలున్నాయి. ఆ సంఘపు పెద్దలు ఒకసారి పుల్లల్లా నా మీదకు వురుకుతారు. ఇతని స్వయంప్రభ వలన పైకి వస్తే "వాళ్లే ఆర్యదేవుని ఆచార్యునిగా యెన్నుకుంటారు." అన్నాడు.

"సంపంగి తోట" శీర్షికన ప్రముఖ రచయిత(త్రు)ల నవలికలు, పెద్ద కథలు ప్రచురిస్తాము.

ఎడిటర్

"నా యేనుగుకన్నా దానిపై నున్న మావటి వాడ్ని అదుపులో వుంచడం నాకూ కష్టమౌతోంది. వేగుల వాళ్లు పంపిన ఏ వార్త నిజమో యే వార్త నిజమని నమ్మించడానికి చేసే మోసమో తెలుసుకోలేక పోతు న్నాను. ఈ ఆర్యదేవుని గురించి యెందుకిలా యింత వివరంగా అడుగుతున్నానంటే వల్లభిలో ఒక రాకు మారుడు, చిత్ర లేఖనంలో ప్రవీణుడు, వచ్చిన యిల్లు వదలి పోయాడని వేగుల వాళ్ల వార్త. బహుశః బౌద్ధ భిక్షువుగా మారాడన్న అనుమానం కలిగింది."

"పోనీ అతనే యీ రాకుమారుడైతే, మీకొచ్చిన లాభమేముంది?"

"ఇతనికి నా కుమార్తెనిచ్చి చేసేస్తే పొరుగున ఉన్న వల్లభివంశంతో పొత్తుకుదురుతుంది. దానికి తను ఒప్పు కోకపోతే యితని ద్వారా వాళ్ల రహస్యాలు యితన్ని బాధించైనా తెలుసుకుని వాళ్లపై దండెత్తాలి. అంచేత ఆర్య దేవునిపై కాస్త దృష్టి పెట్టండి."

"అలాగే" అన్నాడు గుణధర్ముడు.

యశోధనుడు చివరిమాటగా అన్నాడు:

"నేను సభలో ధారాదత్తం చేసిన గ్రామాలు మీ స్వాధీనంలో వున్నవే. బొక్కసం ఖాళీగా వుంది. పంటలు చేతికి అందేలోగా పాలన ఖర్చుల నిమిత్తం మీ దగ్గర నించి అప్పు కావాలి." అని అతని చెవి దగ్గర యెంత కావాలో వూదాడు.

"వడ్డీ యెంత?" సూటిగా ప్రశ్నించాడు గుణ ధర్ముడు.

"బేరమాడినష్టపోదలచుకోలేదు. మీకే ఆవిషయం వదిలేస్తున్నాను."

"ఒక ఏడాదిలో యిచ్చిన బంగారం తిరిగి యిచ్చేస్తే యెనిమిదో వంతు, రెండేళ్లయితేనాల్గోవంతు,ఆరేళ్లయితే సరాసరి నూటికి నూరు పాళ్లు వడ్డీ. అంగీకారమేనా?"

"అవసరం. తప్పదు. లేకపోతే రాజ్యంలో అల్లకల్లో లంతో అసలు సింహాసనానికే మోసం వస్తుంది."

"సరే! వారం రోజుల్లో మీ సిబ్బందిని సరంజా మాతో పంపించండి. ఇప్పుడు మనమిద్దరం చేసుకున్న ఖరారుపత్రం కూడా పంపండి."

సరేనని యశోధనుడు లేచిపోయాడు. బయటనున్న ఆర్యదేవుని చూసి

"ఆచార్య పదవికి తగ్గవాడివి. నీకు చిత్రకళతో యీ అజంతా విహారాలన్నీ కొత్త రూపుతో వెలుగుతాయని ఆశిస్తున్నాను." అంటూ ముందుకు కదిలితే గుణ ధర్ముడు వెంట వెళ్లాడు. మెట్లు దిగుతుంటే ఆర్య దేవుడు మౌనంగా వాళ్లను అనుసరించాడు. వీడ్కోలు అట్టహాసం లేకుండా జరిగి పోయింది. ఏనుగూ పరివారం

---

తులు, చిత్తగించవలెను." నలుగురూ తల పంకించారు. మాబాబే రాబేపోబే దీర్ఘంగా ఆలో చిస్తూ వుండిపోయాడు.

** ** **

కొద్ది నెలల తరువాత లుసాకాలో నవ్వకో యర్వకోయ్ గౌరవార్థం ఒక విందు ఏర్పాటు చేయబడింది. విందులు, వినోదాలు అన్నీ అయి పోయాయి. అందరూ నిశ్శబ్దంగా చూస్తు న్నారు. మాబాబే వినయంగా అర్వకోయ్‌తో కర చాలనం చేస్తూ, "మిస్టర్ నవ్వకో యర్వకోయ్! లోగడ నేను మీ దేశం వచ్చినప్పుడు మీరు మీ రష్యన్ రూలే ఆట చూపించారు. దాని సాయంతో ఇక్కడి మా నిపుణులు ఆఫ్రికన్ రూలే ఆట రూపొందించారు. చూస్తారా?" అని అడిగాడు.

అర్వకోయ్ మొదట కొద్దిగా తెల్లముఖం వేసినా వెంటనే తేరుకుని గంభీరంగా, "తప్ప కుండా చూస్తాను" అన్నాడు. వెంటనే ప్రక్కనే ఉన్న గది తలుపులు తెరవబడ్డాయి. లోపల ఆరుగురు ఆఫ్రికన్ యువతులు, కళ్లు మిరు మిట్లు గొలిపే లావణ్యవతులు, దరిదాపు నగ్నంగా, వివిధ భంగిమలలో నిలబడి వున్నారు. మంత్రముగ్ధుడల్లే ఒకడుగు లోపలికి వేశాడు నవ్వకోయ్.

వెనక నుంచి మాబాబే అన్నాడు- "మిస్టర్ అర్వకోయ్! ఈ మెరుపు తీగల్లో మీకు నచ్చిన వారిని ఒకరిని ఎంచుకోవచ్చు. ఆమె ఈ రాత్రికి మిమ్మల్ని స్వర్గ వీథుల్లో విహరింపజేస్తుంది."

నవ్వకోయ్ నవ్వాడు, "మిస్టర్ పోబే! మీకు మా రష్యన్ రూలే సరిగ్గా అర్థమైనట్టు లేదు, ఇందులో మీకు థ్రిల్ ఏముంది?"

మాబాబే వెంటనే అందుకున్నాడు. "తొందరపడకండి మిస్టర్ అర్వకోయ్! దానికి ఐదింతలు థ్రిల్ ఉంది. ఇందులో వీరిలో ఒక



యువతి మాత్రమే శృంగారవతి. మిగిలిన ఐదు గురూ నరమాంస భక్షకురాళ్లు- జాగ్రత్త!"

నవ్వకో యర్వకోయ్ వెనక తలుపులు భళ్లున మూసుకున్నాయి.